ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేటికేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

గురువారం 08 - 05 - 2025 | హైదరాబాద్ | సంపుటి: 16 | సంచిక: 97 | పేజీలు : 12 | వెల : 2/-







# ఆపరేషన్ సిందూర్‌పై సీఎం రేవంత్ రివ్యూ


**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇవాళ(బుధవారం) ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హెూం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అసవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్దం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార 2లో

### పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు

# తీసుకోవాలి



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

పాకిస్తాన్‌పై భారత బలగాలు దాడులు చేశాయి. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు దాడులు జరిపారు. ఆపరేషన్ సింధూర్‌ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ) కూడా ఆపరేషన్ సింధూర్‌కు సపోర్టు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు తెలిపారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద లక్ష్యాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా 2లో



# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బండ్లగూడ మండలం పరిధిలో హైడ్రా విభాగం అక్రమ కబ్జాదారులపై విరుచుకుపడింది. అక్బర్ నగర్ ప్రాంతంలోని సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకూ ఉన్న ప్రభుత్వ భూమిలో 2000 గజాల మేర కబ్జా చేసిన స్థలాన్ని గుర్తించిన హైడ్రా బృందం, అక్కడ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసింది. హైడ్రా దాడుల నేపథ్యంలో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. ఇందులో భాగంగా, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు లేదా చెరువుల్లో చేపట్టిన నిర్మాణాలపై ఎవరైనా సమాచారమిస్తే, వాటిపై వెంటనే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఉలిక్కిపడిన పాతబస్తీ.. హైడ్రా చేపట్టిన చర్యలతో పాతబస్తీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చర్యలతో కబ్జా రాయుల్లో తీవ్ర 2లో



# 50 ఏళ్ల తర్వాత సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

పాకిస్థాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ%ొ% ఒకవేళ యుద్ధం వస్తే ప్రజలంతా ఎతమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే విషయంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశ వ్యాప్తంగా నేడు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట చేపట్టిన ఈ మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటల నుంచి అరగంట పాటు జరిపారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఈ మాక్ డ్రిల్ ను దేశంలో చేపట్టారు. 50 ఏళ్ల తర్వాత మళ్లీ మాక్ డ్రిల్ సైరన్ మోగింది. 1971లో ఇండియా-పాక్ యుద్ధ సమయంలో ఒకసారి మాక్ డ్రిల్ సైరన్ మోగింది. దేశ వ్యాప్తంగా మొత్తం 244 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరగడం విశేషం..తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే హైదరాబాద్, విశాఖపట్నంలో మాల్ డ్రిల్ జరిపారు. హైదరాబాద్ లో సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్, డీఆర్డీవో, మౌలాలిలో, 2లో

# పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

భారతదేశ వ్యాప్తంగా ఇవాళ(బుధవారం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి 2లో




# అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం..

2

# గోషామహల్‌ను కైవసం చేసుకోవాలి

## -అబ్జర్వర్ వినోద్ కూమార్




హైదరాబాద్ - నేటి కేసరిరి ప్రతినిధి

గోషామహల్ ప్రతినిధి:గోషామహల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ డివిజన్ల కార్యకర్తల సమావేశం గాంధీభవన్ లోని ఇందిరాభవన్‌లో నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ నియమించిన అబ్జర్వర్లు వినోద్ కూమార్ సౌజన్యగౌడ్ సమక్షంలో నిర్వహించినారు. గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మొగిలి సునీత పాల్గోన్నారు. డివిజన్ల వారిగా వినోద్‌కూమార్ ఆదేశాలతో కార్యకర్తలు తమ బయోడేటాలతో పాటు సమస్యలు తెలియజేశారు. వారివిన్నపాలకు వినోద్‌కూమార్ స్పందిస్తూ ఆవేశాలోద్దు వ్యక్తిగత దుషణలు వద్దు ఎవరైనా మిటీంగ్‌లో గాని వ్యక్తిగతంగా గాని నన్ను సంప్రదించవచ్చు.మీ వినతులను మీ సమస్యలను అదిషాఠనం దృష్టికి తీసుకు వెలుతాను.అబ్జర్వర్లుగా గోషామహల్ నియోజకవర్గంలో మేము పర్యటించి మీ వినతులలో మరియు సమస్యల మాకు తెలిపిన ప్రకారం తెలుసుకోవడం జరుగుతుంది. క్షుణ్ణంగా పరీశీలించిన అనంతరమే అదిష్ఠా నానికి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. సమావేశానికి విచ్చేంనపుడు ఎవరుకాని వ్యక్తులపై ప్రత్యక్షంగా వారితో మాట్లాడి వారిపై ఆరోపణలు చేయకూడదు.అందరు కాంగ్రెస్ పార్టీ నియమనిబంధనలు పాటిస్తూ పార్టీ పటిష్టతకోరకు పని చేసి రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో అన్ని కార్పోరేటర్ సీట్లు విజయం సాధించే విధంగా పనిచేస్తూ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా పని చేయాలని అన్నారు.ఏబ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తలు అడిగిన ప్రశ్నకు గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మొగిలి సునీత మాట్లాడుతూ నాకు 20 రోజుల ముందు బీఫాం ఇవ్వడం వలన నియోజక వర్గంలో బూతు స్థాయి కార్యకర్తలను కలవడం కొరకు ఇబ్బంది కలిగింది.కొంత మంది నాయకులు కార్యకర్తలను కలుచుటకొరకు ఇబ్బంది పెట్టినారు.ఈ సమన్వయ లోపాన్ని సరిచేసుకోవల్సిన సమయం వచ్చినది.కొంత మందినాయకులు అవగాహన లేకుంట మాట్లాడుతున్నారు.నేను పుట్టింది గోషామహల్ నియోజకవర్గంలో విద్యాభ్యసం చేసినది గోషామహల్ నియోజక వర్గంలోనే అవగాహన లేకుండా అనవసర మాటాలు మాట్లాడవద్దని అలా మాట్లాడే నాయకులను హెచ్చరించారు.త్వరలోనే ప్రభుత్వ పథకాలలో మనఅందరం పాల్గోందాం.ఈ విషయాన్ని ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్ళినాను అని అన్నారు.అనంతరం వినోద్‌కూమార్ మాట్లా డుతూ గోషామహల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పదవులు రద్దయినట్లు ప్రకటించినారు.ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు బండా ఆశోక్ ఖైరతాబాద్ జిల్లా మహిళాధ్యక్షురాలు ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ ,డా?ఆర్వల్లి శ్రీనివాస్ వంజరీ,శ్రీకాంత్ యాదవ్ ,దానరి రాజ్‌కూమార్,సుభాష్ (లడ్డూ) ఎం.శ్రీనివాస్, బి.వెంకటేష్ ,జహంగీర్ ,ఖాదీర్ ,యోగి,రాంబాబు గౌడ్,బి.సతీష్‌గౌడ్, చంద్రమోహన్ యాదవ్, ఆశోక్, తదితరులు పాల్గోన్నారు.



## అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం.. రక్షణ మంత్రి

న్యూఢిల్లీ - నేటి కేసరి ప్రతినిధి

ఆపరేషన్ సింధూర్‌తో పహల్గాం ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టామని, సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించామని చెప్పారు. మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. 6 రాష్ట్రలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టిన 50 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని సాయుధ బలగాలు విజయవంతంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని అభినందించారు.పహల్గాంలో ఉగ్రవాదులు 25 మంది టూరిస్టులు, ఒక కశ్మీర్ పోనీ రైడ్ ఆపరేటర్‌ను అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులపై దాడి చేసే హక్కును భారత్ సమర్థవంతంగా ఉపయోగించుకుందని రాజ్‌నాథ్ చెప్పారు. భారత సాయుధ బలగాలు చరిత్రను తిరగరాశాయని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. రామాయణంలో రావణాసురుడు సీతమ్మ వారిని నిర్బంధించిన అశోకవనాన్ని హనుమంతుడు నాశనం చేశాడని, అదే స్ఫూర్తితో భారత్ ప్రతిదాడి జరిపిందని ఉదహరించారు. "మన అమాయక పౌరులను ఎవరైతే చంపారో వారిని మాత్రమే మనం చంపాం" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ధ్వంసం చేశాయి. గట్టి బదులిచ్చాయి. కచ్చితమైన ప్రణాళికతో ఇదంతా చేశాం. ఉగ్రవాదుల నైతికస్థైరాన్ని దెబ్బతీశాం. ఈ దాడులను ఉగ్రవాద శిబిరాలు, మౌలిక వసులకే పరిమితం చేశాం. మన సాయుధ బలగాల ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు.

## ఆపరేషన్ సిందూర్..
## పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహిస్తున్నాయి. పహల్గామ్‌ల్ అమాయకులైన భారత పర్యాటకులు 26 మందిని పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేసి చంపేశారు. ఈ ఘటనను ప్రపంచ వ్యాప్తంగా ఖండించారు. ఈ క్రమంలో భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యలో యుద్ధం వస్తే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలనే అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాక్ డ్రిల్ జరపనున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే మాక్ డ్రిల్‌పై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు(మే7) సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, కంచన్ బాగ్, నానాల్‌నగర్‌లలో మాక్ డ్రిల్ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న కంటోన్మెంట్ ఏరియాల ద్వారా ప్రజలను రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని...ధైర్యంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, పరిస్థితులు కనిపిస్తే దగ్గరలోని పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.భారతదేశ సరిహద్దుల్లో ఉన్న పరిస్థితుల దృష్ట్యా హైదరాబాద్ నగర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల రక్షణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో సాయుధ దళాలను చూసి గర్విస్తున్నానని.. జై హింద్ అని అభినందనలు తెలిపారు. భారతదేశం ఎవరికి తలవంచాల్సిన విధంగా ఉండకూడదని అన్నారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అంతర్గత భద్రతకు సంబంధించి కఠినంగా వ్యవహరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్ కలెక్టర్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎక్కడైనా, ఏదైనా ప్రజలకు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీస్ అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఇండియన్ ఆర్మీకి సెల్యూట్...

## ఫహల్గాం ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైనస్పందనకు శ్రీకారం చుట్టింది....

**ఆపరేషన్ సింధూర్‌తో దాయాది దేశానికి వార్నింగ్..**
**దేశ సత్తా చాటిన సైనిక దళాలకు, పీఎం మోడీ దార్శనిక నాయకత్వానికి ధన్యవాదాలు..**
**ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల జిల్లావ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో బిజెపి శ్రేణుల ప్రత్యేక పూజలు, ప్రార్థనలు..**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



నేటి కేసరి ప్రతినిధి - కరీంనగర్

పహల్గంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందన కు శ్రీకారం చుట్టిందని , పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై" ఆపరేషన్ సిందూర్" పేరుతో మెరుపు దాడులు చేసి , దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి, ప్రధానమంత్రి మోదీ దార్శనిక నాయకత్వానికి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన సెల్యూట్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా దాడులు ప్రారంభించిన దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక, పూజలు ప్రార్థనలు నిర్వహించారు.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. ఉగ్రదాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని, మన నేలపై దాడి చేస్తే , శాంతికి విఘాతం కలిగిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో దాయాది దేశానికి , ఉగ్రముకలకుతెలిసి వచ్చేలా ఆపరేషన్ సింధూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడుల తో సమాధానం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడులు పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా జరిగాయన్నారు. పాకిస్తాన్, పిఓకే లోడింగ్ 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడి చేసి ధ్వంసం చేశాయని తెలిపారు. ప్రధానంగా జెషే మహమ్మద్, లష్కరే తోబియా, హిజ్బుల్ ఉక్రముకల పీచమని చేయాలా, ఆయా సంస్థల హెడ్ క్వార్టర్స్ పై భారత సైన్యం విరుచుకుపడి , మెరుపు దాడులు చేసిందని తెలిపారు. పాక్ రాడార్లకు దొరకకుండా, కేవలం టెర్రర్ క్యాంపు లను టార్గెట్ చేసి దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా , ఖచ్చితమైన ఉగ్రవాదుల శిబిరాల టార్గెట్లతో అర్ధరాత్రి 1.28 గంటలకు మొదలైన ఆపరేషన్ సిందూర్ 9 చోట్ల జరిపిన దాడుల్లో వందమంది టెర్రరిస్టులు హతమయ్యారని తెలిపారు. న్యాయం గెలిచిందని , ఉగ్రవాదులకు , పాకిస్తాన్ కు, ప్రపంచానికి భారత సత్తా ఏంటో తెలిసి వచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ కు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, సోషల్ మీడియా వేదికగా మేరా భారత్ మహాన్, జైహింద్ అని మద్దతు తెలియజేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఆకుల రాజేందర్, సంపత్ రావు, రాంబాబు, షఫి, దేవేందర్, విజయ్, సమ్మయ్య, దుర్గయ్య, సాయిరెడ్డి, చుక్కల్ రెడ్డి, గోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



## 50 ఏళ్ల తర్వాత సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

మొదటి పేజీ తరువాయి

విశాఖలో రెండు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు.హైదరాబాద్ లోకేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలో బుధవారం మాక్ డ్రిల్ ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని రెండు నిమిషాలపాటు సరైన్ మోగించారు. హైదరాబాద్ లో మాక్ డ్రిల్ సైరన్ మోగడంతో డిఫెన్స్ బృందం మాక్ డ్రిల్ ప్రారంభించింది. యుద్ధం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లు మాక్ డ్రిల్ చేశారు. దాడుల తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గాయపడిన వారికి అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించడం, ప్రజలను ఎన్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు రక్షించే విధానం అవగాహన కల్పించారు.మాక్ డ్రిల్ తిలకించేందుకు మాక్ డ్రిల్ జరిగే ప్రాంతాలకు పెద్ద ఎత్తున్న ప్రజలు చేరుకున్నారు. ఈ మాక్ డ్రిల్‌ను పోలీసులు, డిఫెన్స్ సంయుక్తంగా నిర్వహించాయి. హైదరాబాద్ లోని సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్‌డీఓ, మౌలాలి ఎన్ఎస్‌సీ తదితర ప్రాంతాల్లో డ్రిల్ ప్రారంభించారు. కంట్రోల్ కమాండ్ రూమ్ నుంచి పోలీసులు ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. అనంతరం పోలీసు కంట్రోల్ కమాండ్ రూమ్ నుంచి సీపీ సి.వి.ఆనంద్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. నాలుగు చోట్లు వైమానిక దాడులు జరిగే విధంగా మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు.

## చాంద్రాయణగుట్ట కూల్చివేతలు..
## అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

మొదటి పేజీ తరువాయి

గందరగోళం నెలకొంది. అయితే ఈ కూల్చి వేతలకు వ్యతిరేకంగా పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకులు హైడ్రా అధికారులపై నిరసన చేపట్టారు. హైడ్రాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన చేపట్టిన ఎంఐఎం నేతలు, మహిళా నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి: అసదుద్దీన్

మొదటి పేజీ తరువాయి

కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని తెలిపారు. జై హింద్.. ఆపరేషన్ సింధూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు. కాగా.. భారత పర్యాటకులపై ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రమూకలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 26 మంది భారత పర్యాటకులు చనిపోయారు. ఈదాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ఖండించాయి. ఈ క్రమంలో భారతదేశానికి పలు దేశాలు మద్దతు ఇచ్చాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులు తమపై చేసిన దాడులకు గట్టిగా సమాధానం చెబుతామని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు చేశాయి. ఈదాడుల్లో 50కు పైగా ఉగ్రవాదులు మృతిచెందగా... పలువురికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది.

## రైతులు తక్కువ పెట్టుబడితో సేంద్రియ సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలి
## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



నేటి కేసరి చర్ల మే 07

చర్ల మండలంలోని రైతులు తక్కువ పెట్టుబడితో సేంద్రియ సాగు చేసి అధిక పంటలు పండించి అధిక దిగుబడులు సాధించే విధంగా అడుగులు వేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. బుధవారం నాడు చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గిరిజన రైతులతో ఆయన వ్యవసాయంలో పాటించవలసిన మెలకువలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలోని రైతులు ఎక్కువ శాతం మిర్చి పంటలు పండిస్తారని ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధర లేక పండిన పంటను దళారుల పాలు కాకుండా మేలురకమైన విత్తనాలతో చాప్ట సంబంధించిన మిరప పంటలను పండించి అధిక లాభాలు ఇచ్చే మామిడి తోటలు, మునగ పంటలుతో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ పంటలకు కావలసింది కేవలం గ్రామాలలో దొరికే సహజ వనరులతో ఈ పంటలు పండించవచ్చని, ప్రతి గ్రామంలో ఈజీఎస్ పనులు చేసుకోవచ్చని ఆపనుల ద్వారానే మన పంట పొలాలలో పాం పౌండ్స్ నిర్మాణం చేసుకొని చేపల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని, ప్రస్తుతం మన జిల్లాలో మునగ పంటలు 600 వరకు రైతులు వేసి అధిక లాభాలు పొందుతున్నారని, మునగ కాయలతో పాటు మునగ ఆకులు ఎండబెట్టి పొడి చేసి కిలో 3000 రూపాయల చొప్పున అమ్మకాలు చేసుకోవచ్చని, మునగ గింజలతో నూనె తీసి అమ్ముకుంటే అధిక లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ ఎస్సీ చైర్మన్ రవికుమార్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఆర్డీవో దామోదర్ రావు గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఘటనను రాజకీయం చేయొద్దు

## -అక్రమ వలసదారులను పంపించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

**నేటి కేసరి జగిత్యాల మే 7**

భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించి వెంటనే దేశ బహిష్కరణ చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ పహల్గామ్ ఘటన గురించి మోడీకి మూడు రోజుల ముందే తెలుసని అందుకే జమ్మూ కాశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నాడని ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనం అని విమర్శించారు. దాడి జరిగిన తర్వాత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి మోడీ చేస్తున్న ఒక్కొక్క ప్రయత్నం పాకిస్థాన్ కు కంటిమీద కునుకు లేకుండా చేస్తే సెక్యులజం ముసుగులో దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విదంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.పాకిస్థాన్ దగ్గర అణుబాంబులు ఉన్నాయని దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని లేకుంటే భారత్ కు నష్టమని కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించడం చూస్తే ఈదేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం వైపు ఉన్నారా తీవ్రవాదుల వైపు ఉన్నారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. పాకిస్థాన్ ఎలాంటి చర్యలకు పాల్పడ్డ భారత్ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని దేశంలోని త్రివిధ దళాలు భరోసా ఇస్తున్నాయని పాకిస్తాన్ బాంబులు పెల్చితే భారత్ చూస్తూ ఊరుకోదని భారత్ కూడా బాంబులు పేల్చుతుందని అవి రాహుల్ గాంధీ పెళ్ళిలో పేల్చడానికి దాచుకోవడం లేదని ఏద్దేవా చేశారు. పహల్గామ్ ఘటన ఇంటెలిజెన్స్ వైఫల్యం అంటున్న కాంగ్రెస్ నాయకులు మరి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, శ్రీపాద రావులను చంపినప్పుడు మీ ఇంటలిజెన్స్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ఉగ్రవాదులకు మద్దతుగ నిలవడం కాంగ్రెస్ కు కొత్తేమి కాదని 26/11దాడిలో వందల మంది చావుకు కారణం అయిన కసబ్ కు శిక్ష పడితే అర్ధరాత్రి సుప్రీం కోర్టు తలుపులు తెరిపించి న్యాయసహాయం అందించి కాపాడే ప్రయత్నం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.దేశంలో ఉగ్రవాదుల దాడి జరిగిన ప్రతిసారి సోనియా, రాహుల్ దేశంలో ఎందుకు ఉండడం లేదని వారు విదేశాలకు వెళ్ళగానే దాడులు జరగడం వెనకాల ఉన్న మర్మం ఏమిటో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ముగింపు సందర్భంగా జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదులను అతిదగ్గరగా చూశానని వారు నాతో మాట్లాడాలి అన్నారని చెప్పిన వ్యాఖ్యలు గుర్తు చేసుకోవాలని ఉగ్రవాదులు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా మేనల్లుళ్ళు అవుతారా ఏంటి అని అన్నారు.ఇప్పటివరకు భారత్ జరిపిన దాడుల్లో పాక్ సైన్యం, ఉగ్రవాదులు చనిపోతే పాక్ ధ్రువీకరించిన అదంతా డొల్ల అని ఆధారాలు చూపించమని భారత సైన్యాన్ని శంకించిన కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలోనే దేశభక్తి లేదని దుయ్యబట్టారు.ఖర్గే చేసిన వ్యాఖ్యలు భారత సైన్యం యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేవిదంగా ఉన్నాయని ఉగ్రవాదంపై ఒక నిర్ణయాత్మకమైన దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



ఈసమావేశంలో బిజెపి నాయకులు నలువాల తిరుపతి, గుంటుక సదాశివ్,రుద్ర శ్రీనివాస్,జంబర్తి దివాకర్, కొక్కు గంగాధర్, సుంకేటి దశరథరెడ్డి, మద్రిపల్లి సత్యమ్,ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, జున్ను రాజేందర్, ఆముద రాజు, సిరికొండ రాజన్న, చిట్యాల రాము,గడ్డల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



**నేటి కేసరి జగిత్యాల మే 7:**

జగిత్యాల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల నగర సేవా ప్రముఖ ఎలగందుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో మహిళలు మూడు నెలలు ట్రైనింగ్ పొందుతారని రాజేంద్రప్రసాద్ తెలిపారు. సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షులు తవుటు రామచంద్రం, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహకోసాధికారి అనపురం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో వాసవి మాత ఆలయంలో సుప్రభాత సేవ

### 500 మంది మాతల చే సామూహిక కుంకుమార్చన





**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి మే 7**

జగిత్యాల జిల్లా కేంద్రం రామ్ బజార్ లోని వాసవి మాత ఆలయంలో వాసవి మాత జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవమూర్తికి పల్లకి సేవ, ఫల పంచామృత అభిషేకం, వసంత రుతువులో లభ్యమయ్యే, ఆమ్ర, పలరసాభిషేకం నిర్వహించారు. దాదాపు 500 మంది మాతాలు సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్నారు. సభాపతి బ్రహ్మశ్రీ తిగుల్ల విషు శర్మ కుంకుమార్చన ఘనంగా జరిపించారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు .అనంతరం మహా అన్నప్రసాదం పంపిణీ చేశారు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న సువాసినిల్లకు లక్కీ డ్రా ద్వారా 11 మందిని ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం, మాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ కేసులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎత్తి వేయాలి

### సిఎం ముఖ్య సలహాదారుకు విజ్ఞప్తి చేసిన మహంకాళి రాజన్న

**నేటి కేసరి జగిత్యాల మే 7**



గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాములో తెలంగాణ ఆర్టీసి కార్మికులపై, ఉద్యమ కారులపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా పెట్టిన కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ముఖ్య సలాహాదారు వేమ్. నరెందర్ రెడ్డి కి జగిత్యాల ఉద్యమకారుడు మహంకాలి రాజన్న విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో స్వయంగా ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్టీసి సమస్యల పట్ల కార్మికులు 2019లో చేసిన సమ్మె కాలంలో పోలీసులు అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారని రాజన్న ఆరోపించారు. జగిత్యాలలో మూడు కేసుల ద్వారా 43 మంది, ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో అనేక మంది తప్పుడు కేసులతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని ఇలాంటి అన్ని అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి బాధిత కార్మికులను, ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఏడవ రోజు కొనసాగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్





**కొడిమ్యాల .మే 6 . నేటి కేసరి..**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ లో మే 1నుండి జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం కొనసాగింది. మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న మండల స్థాయి విలేజ్ టు, విలేజ్ క్రికెట్ మ్యాచ్ ఏడవ రోజు కొనసాగింది.మొదటి మ్యాచ్ నమిలి కొండ పై డబ్బు తిమ్మయ్యపల్లె టీమ్ విజయం సాధించింది. రెండో మ్యాచ్ పడమటివాడ రెడ్డి టీం పై కాశీ నగర్ టీం గెలిచింది. మూడో మ్యాచ్లో పోలీస్ టీమ్ పై శేఖర్ 11 కొడిమ్యాల టీం విజయం సాధించింది. అనంతరం గెలిచిన క్రికెట్ టీం లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మొగిలి నాగరాజు, మారు పాక నాగరాజు, సుమంత్,సూరజ్ , జాతీయ, అంతర్జాతీయ అవార్డ్ గ్రహీత ఏనుగు ఆదిరెడ్డి, ఎంపైర్లు, క్రీడాకారులు, ప్రేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు కొనసాగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్











**కొడిమ్యాల .మే 6 .నేటి కేసరి.**

. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ లో మే 1నుండి జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం కొనసాగింది. మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న మండల స్థాయి విలేజ్ టు, విలేజ్ క్రికెట్ మ్యాచ్ ఆరవ రోజు కొనసాగింది.మొదటి మ్యాచ్ హిమ్మత్రావుపేటపై పోలీస్ టీమ్ విజయం సాధించింది. రెండో మ్యాచ్ బోల్లెన్ చెరువు టీం పై కొడిమ్యాల ముదిరాజ్ టీం గెలిచింది. మూడో మ్యాచ్లో అంబేద్కర్ టీం పై తిరుమలపూర్ టీం విజయం సాధించింది. నాలుగో మ్యాచ్లో రెడ్ స్టార్ యూత్ పై చత్రపతి శివాజీ యూత్ కొడిమ్యాల విజయం సాధించాయి. అనంతరం గెలిచిన క్రికెట్ టీం లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మొగిలి నాగరాజు, మారు పాక నాగరాజు, సుమంత్,సూరజ్ , జాతీయ, అంతర్జాతీయ అవార్డ్ గ్రహీత ఏనుగు ఆదిరెడ్డి, ఎంపైర్లు, క్రీడాకారులు, ప్రేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**చిన్నశంకరంపేట, మే 7 ,నేటికేసరి**



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన శాలిపేట గ్రామానికి చెందిన తులసికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషితో సీఎం ఫండ్ రూ.60వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల గోపాల్ రెడ్డి బాధిత కుటుంబానికి బుధవారం అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ 11 మందికి నాలుగు లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన



**కొడిమ్యాల. మే 7. నేటి కేసరి.**

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు, తంత్రాలు, ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ ,పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్నశంకరంపేట, మే 7 ,నేటికేసరి**

చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో చౌటకూరి బాలమణి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు రూ. 5000వేల రూపాయలను ఆర్థిక సాయం బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ బందెల ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్, చౌటకూరి శ్యామ్, చౌటకూరి సిద్ధిరాములు, మోతిరాం, నాగేష్, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందెల సుధాకర్ పాల్గొన్నారు..

## జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**నేటి కేసరి జగిత్యాల ( వీర్ల కిషన్ రావు ) మే 7**

భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బానసంచా, పేల్చి మోడీ కి పాలాభిషేకం సీట్ల పంపకం చేశారుఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్ట వేణి అరుణ్ కుమార్ జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు భజరంగ్ దాల్ కన్వీనర్ పాదం మహేందర్ విశ్వ దుర్గం కృష్ణ ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు బిజెపి సీనియర్ నాయకులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌కు గుణపాఠం ఎలా

భారత్, పాకిస్థాన్‌ల మధ్య మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈ సారి భారతదేశం నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని, పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పి తీరుతుందనే విషయమై స్పష్టమైన సంకేతాలు లభిస్తున్నాయి. దేశ విభజన కాలం నుంచీ పాకిస్థాన్ భారతదేశం పట్ల ఎన్నో దురాగతాలకు పాల్పడింది. మరెన్నోసార్లు భారత్ చేతుల్లో దెబ్బతిన్నది. అయినా ఆ దేశం వైఖరి మారడం లేదు. మత రాజ్యంగా మారడమే పాకిస్థాన్‌కు ప్రాణాంతకంగా మారుతోందా? ఆ దేశ పాలకులు తొలినాటి నుంచీ అనుసరిస్తున్న విధానాలు ఏ గుణపాఠాలు నేర్పుతున్నాయి? 'నీవు కనుక నా స్నేహితుడువి కాకపోతే ఈ పాటికి నేను నిన్ను చంపేసి ఉండేవాడిని..' అని ఒక సాయంత్రం ప్రముఖ ఉర్దూ రచయిత సాదత్ హసన్ మంటోతో ఒక హిందూ మిత్రుడు యధాలాపంగా అన్నాడట. దేశ విభజన సమయంలో భారతదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించిన మంటో ఆ మరుసటి రోజే పాకిస్థాన్ వెళ్లిపోయారు. అక్కడ కూడా పెచ్చరిల్లుతున్న ఉన్మాద పరిస్థితులను, అసహనాన్ని చూసి ఆయన తట్టుకోలేకపోయారు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన సాదత్ హసన్ మంటో ఈ విభజనను ఒక బీభత్స విషాదంగా, రాజకీయ సామాజిక ఉన్మాదంగా అభివర్ణించారు. ఈ అర్థరహిత మతోన్మాదాన్ని ఆయన ప్రతీకగా తీసుకుని 'తోబాటేక్ సింగ్' అనే కథను రచించారు. దేశ విభజన వల్ల జరిగిన దుష్పరిణామాలను వివరిస్తూ ఆర్ఎస్ఎస్ మేధావి రాంమాధవ్ కూడా తన పుస్తకం '%ఙష్ట్రవ ఎఱఅఎబ్ఱు ాఖుతీఱఎఅస్త్రవ%'లో సాదత్ హసన్ మంటో రచనలను ఉటంకించారు. పాకిస్థాన్ ఒక స్వీయ విచ్ఛిన్నకర శక్తిగా మారే పరిణామం గురించి మంటో ఆనాడే ఊహించారు. 'మీరు పాకిస్థాన్‌కు సైనిక సహాయం చేస్తున్నారంటే మా ముల్లాలను సాయుధం చేస్తున్నారన్నమాట' అని ఆయన 1950లలో 'లెటర్స్ టు అంకుల్ శామ్' పేరిట వరుసగా రాసిన వ్యాసాల్లో వ్యాఖ్యానించారు. సంగీతం, కళలు, సాహిత్యం కవిత్వంపై నిషేధం విధించే రోజులు వస్తాయని ఆయన 'అల్లా దయతో' అన్న శీర్షికతో రాసిన వ్యాసంలో ఆనాడే ఊహించారు. 'మా నాన్న ఊహించినట్లే పాకిస్థాన్‌లో అసహనం తీవ్రంగా పెచ్చరిల్లిపోయింది.. ఎందరో ప్రచురణ కర్తలు, జర్నలిస్టులను మతోన్మాదులు హత్య చేశారు..' అని మంటో కుమార్తె నస్రత్ వాపోయారు.

'ఇస్లామిస్టులు వేరు, ముస్లింలు వేరు..' అని ప్రముఖ రచయిత %ఖుతీవని ఖీఞుష్ట్ర% లాతారిక్ ఫతే తన '%జష్ణుంఱఅస్త్ర ఖ వీఱతీఞుస్త్రవ : ఎష్ట్రవ్ తీఞుస్త్రఱఎ ×శ్రీశ్రీబంఱశీఅ శీట ఖఅ ×ంశ్రీఖఎఱఎ ర్ష్వ%' పుస్తకంలో రాశారు. ఇస్లామిస్టులు మతరాజ్యాన్ని కోరుకుంటే, ముస్లింలు ఆధ్యాత్మికతను కోరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా వలస పాలనలో కునారిల్లుతున్న పరిస్థితుల్లో ప్రభవించిన పాకిస్థాన్ ముస్లిం ఉదారవాదులకు, వారిలో ఉన్న సూఫీ తత్వానికి, ప్రజాస్వామ్యానికి, బహుళ మతస్తులకు వేదికగా మారుతుందని అనేక మంది కలలు కన్నారు. అయితే విషాదకరంగా ఆ దేశం ఒక మత రాజ్యంగా మారిపోయింది. భారత్ నడిచిన దారిలో సాగలేదు. భవిష్యత్తులో హిందువులు హిందువులుగా, ముస్లింలు ముస్లింలుగా ఉండరని, మతం వారి వ్యక్తిగత విశ్వాసంగానే ఉన్నప్పటికీ వారు ఈ దేశ పౌరులుగా ఉండిపోతారని ప్రకటించిన పాకిస్థాన్ వ్యవస్థాపకుడు జిన్నా ఆ తర్వాత తన మాటలకు కట్టుబడకుండా తన దేశాన్ని మత రాజ్యంగా మార్చారు. దళితుల రాజకీయ హక్కులకోసం పోరాడుతూ జిన్నాకు సన్నిహితుడైన జోగేంద్రనాథ్ మండల్ దేశ విభజన తర్వాత పాకిస్థాన్ తొలి న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1948లో భారత పాక్ యుద్ధం, మత కల్లోలాల తర్వాత ఆయనకు కీలకమైన ఫైళ్లు ఇవ్వడం నిరాకరించారు. ఇస్లాంను పాకిస్థాన్ అధికార మతంగా ఆ దేశ తొలి ప్రధాని లియాఖత్ అలీఖాన్ ప్రకటించిన తర్వాత మండల్‌పై దూషణలు, దాడులు పెరిగిపోయాయి. 1950 అక్టోబర్‌లో జోగేంద్రనాథ్ మండల్ కలకత్తాకు పారిపోయి రావాల్సి వచ్చింది. పాకిస్థాన్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు. 1965లో దేశాధ్యక్ష పదవిని నిలబెట్టుకునేందుకు ఎన్నికలను రిగ్ చేసి గెలిచిన అయూబ్ ఖాన్ తనపై ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు 'ఆపరేషన్ జిబ్రాల్టర్' పేరిట వేలాది పాక్ సైనికులను సివిల్ దుస్తులతో కశ్మీర్‌లోకి పంపారు. ఆపరేషన్ జిబ్రాల్టర్ మాత్రమే కాదు, భారత సరఫరాలను అడ్డుకునేందుకు జమ్మూ%-%కశ్మీర్‌లో అఖ్నూర్ వంతెనను స్వాధీనం చేసుకునే లక్ష్యంతో నిర్వహించిన ఆపరేషన్ గ్రాండ్ స్లామ్ కూడా విఫలమైంది. అయినప్పటికీ ఆయనను విమర్శించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రించారు. పాకిస్థాన్ సంరక్షకుడుగా సుప్రసిద్ధుడైన అయూబ్ ఖాన్ మరో దశాబ్దం పాటు అధికారంలో కొనసాగగలరని చాలా మంది భావించారు. నాలుగేళ్లలోనే ప్రజాగ్రహం ఆయనకు వ్యతిరేకంగా పెల్లుబుకింది. లక్షమందిని నిర్బంధించినా, వందల మందిని హతమార్చినా ఆయన గద్దె దిగాల్సి వచ్చింది. 50లక్షల మంది కశ్మీరీలకోసం పది కోట్ల మంది పాకిస్థానీయుల ప్రాణాలను పణంగా పెట్టలేమని ఆయన చెంపలేసుకున్నారు. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపుకుంటూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో పనిచేసిన అనేకమంది విదేశీ జర్నలిస్టులు ఈ వాస్తవాన్ని తమ వ్యాసాల్లో, పుస్తకాల్లో చిత్రించారు. కశ్మీర్ అనేది పాక్ వ్యూహాత్మక సంస్కృతిపై ఆధిపత్యం చలాయిస్తోందని 'ద టైమ్స్' విలేఖరి అనాటో లెవియన్ తన పుస్తకం 'పాకిస్తాన్%-% ఏ హార్డ్ కంట్రీ'లో వ్యాఖ్యానించారు. ఇదే పాకిస్థాన్‌కు తీరని నష్టం చేసిందని, దీనివల్ల ఆ దేశం పూర్తిగా విచ్ఛిన్నమయ్యే అవకాశాలు లేకపోలేదని ఆయన పదేళ్ల క్రితమే రాశారు. భారతదేశం తమకు శత్రువని, అది పైకి కనపడినంత బలమైన దేశం కాదని, ఆ దేశంలో లుకలుకల్ని తాము ఉపయోగించుకుంటామని పాక్ సైనికాధికారులు తనకు చెప్పినట్లు ఆయన రాశారు. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయని, ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయని కూడా ఆయన స్పష్టంగా చెప్పారు. 2011లో ప్రముఖ జర్నలిస్టు కుల్దీప్ నయ్యర్ నేతృత్వంలో శాంతి బృందంలో భాగంగా పాకిస్థాన్‌ను సందర్శించినప్పుడు లాహోర్‌లో ధ్వంసమైన ఒక దేవాలయాన్ని, ముస్లింలు ఆక్రమించిన చరిత్రాత్మక గురుద్వారాను స్వయంగా చూశాను. బహుళమత సంస్కృతిని ధ్వంసం చేసిన పాకిస్థాన్ ఏం సాధించింది?ద1971లో బంగ్లాదేశ్ ఆవిర్భావంతో తన జనాభాలో 54 శాతం కోల్పోయి అవమానాల పాలైనా, 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారలేదు. జియా ఉల్ హఖ్ ఏలుబడిలో పాకిస్థాన్‌కు, ఆ దేశంలోని మదర్సాలు ఉగ్రవాదాన్ని పెంచి పోషించేందుకు సహాయపడిన అమెరికా సెప్టెంబర్ 11 దాడుల తర్వాత తన వైఖరిని మార్చుకుంది. ముషారఫ్‌పై ఒత్తిడి చేసి ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును తగ్గించేందుకు తోడ్పడింది. అబోటాబాద్‌లో అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత పాక్ సైన్యం నైతిక స్థైర్యం కోల్పోయింది. కాబూల్‌లో అమెరికన్ రాయబార కార్యాలయంపై దాడి చేసిన హక్కానీ నెట్‌వర్క్ వెనుక పాక్ సైనికాధికారుల హస్తం ఉన్నదని న్యూయార్క్ టైమ్స్ జర్నలిస్టు కర్లోట్టా గాల్ తన పుస్తకం 'ద రాంగ్ ఎనిమీ'లో రాశారు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుంటుందని, అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోతోందని ఆమె రాశారు. క్రమంగా ఉగ్రవాదంపై పోరులో పాకిస్థాన్ తన మిత్రపక్షం కాలేదని అమెరికా గ్రహించింది. 2001 నుంచి 2003 మధ్య న్యూఢిల్లీలో అమెరికా రాయబారిగా ఉన్న రాబర్ట్ డి బ్లాక్‌వెల్ భారత్‌కు పూర్తి మద్దతునీయాలని సూచించిన తర్వాత అమెరికా విదేశాంగ విధానంలో మార్పు ప్రారంభమైంది.ద1948లో ఐక్యరాజ్యసమితి కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత వేలాది ప్రజల ప్రాణాలు పోయినప్పటికీ వేల కోట్ల నిధులు వృధా అయినప్పటికీ నియంత్రణ రేఖ ఒక అంగుళమైనా మారలేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానడం లేదు.

-ఎడిటర్

# వారిలో.. షో-ఆఫ్ సిండ్రోమ్



సోషల్ మీడియా ఇప్పుడు జీవితంలో భాగమైంది. ఉదయం కాఫీతో సెల్ఫీ నుంచి రాత్రి గుడ్‌నైట్ ఎమోజీ వరకు అన్నీ ఇక్కడే కనిపిస్తాయి. సామాన్యుల నుంచి రాజకీయ నాయకులు, అధికారుల వరకు అందరూ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు సమాచార షేరింగ్ కోసం వచ్చిన ఈ వేదిక ఇప్పుడు షో-ఆఫ్ సిండ్రోమ్‌గా మారింది. ఎందుకిలా? దీని ప్రభావం ఏంటి?సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు.సోషల్ మీడియా ఒకప్పుడు స్నేహితులతో మాట్లాడే సాధనంగా ఉండేది. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఇలా సామాజిక మాధ్యమాల విప్లవం విస్తరించింది. వాట్సాప్‌లో స్టేటస్‌లు, టెలిగ్రామ్ గ్రూప్‌లు కూడా జోడయ్యాయి. రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారం కోసం వీటిని వాడుతున్నారు. అధికారులు తమ పనులను ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యులు సెల్ఫీలు, రీల్స్‌తో బిజీగా గడిపేస్తున్నారు. ఈ వేదిక ఇప్పుడు లైక్‌లు, షేర్ల కోసం పోటీపడే రణరంగంగా మారిపోయింది. దీంతో ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్ పుట్టుకొచ్చింది.ఇది ఇతరుల మనస్తత్వాన్ని ప్రభావితం చేసేందుకు వేసే ఎత్తుగడ. ఎవరి ప్రభావం ఎక్కువగా ఉంటుందో, ఎవరు ఎక్కువ లైకులు, షేర్స్, కామెంట్లు సాధిస్తారో అనేది లక్ష్యంగా మారిపోయింది. అధికారులు, రాజకీయ నాయకులు తమ పనులను గొప్పగా చూపించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రతిరోజూ చేసే సాధారణ కార్యక్రమాలను కూడా అసాధారణ ఘట్టాలుగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఒక సమావేశానికి హాజరైనా, షేక్ హ్యాండ్ ఇచ్చినా.. దాన్నో చారిత్రక క్షణంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కన్నా, సెల్ఫ్-ప్రొమోషన్ మిన్నఅన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

రోజువారీ ఉదాహరణలు..సామాన్యంగా వ్యక్తులు తమకు అనుకూలమైన అభిప్రాయాన్ని ప్రజల్లో జొప్పించేందుకు ఈ సోషల్ మీడియాను బలంగా ఉపయోగిస్తారు. పత్రికలు, టీవీ లాంటి సంప్రదాయ మీడియా వేదికల్లో పబ్లిష్ అయ్యేవి, ప్రసారం అయ్యే వాటికి కొంత ప్రామాణికత ఉంటుంది. కానీ, సోషల్ మీడియా వేదికలపై ఎలాంటి నియంత్రణ కనిపించదు. వాస్తవికత పక్కన పెట్టేసి.. తమ గురించి, తమ పనితీరు గురించి ఎవరు పడితే వారు, ఏవేవో కథనాలు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఈ ధోరణికి అలవాటుపడ్డారు. లైక్‌లు, కామెంట్లు, షేర్ల కోసం పిల్లల నుంచి పెద్దల వరకు కొందరు తక్కువ స్థాయి కంటెంట్ పోస్టు చేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే ఎవరైనా తాము చేసిన పనికన్నా.. ప్రచారానికే ఎక్కువగా ఆరాటపడుతున్నారు.

సెల్ఫ్‌డబ్బా.. సోషల్ మీడియాలో మీ గురించి ఇతరులు ఏం ఆలోచిస్తారనేది ముఖ్యమైంది. ఒక నాయకుడు రోజూ పోస్టు పెడితే అతను చాలా చురుగ్గా ఉన్నట్టు కనిపిస్తుంది. నిజంగా గ్రౌండ్ లెవల్‌లో ఆ పని జరిగిందా అంటే అనుమానమే! 'నేను ఇలా చేశాను' అని చెప్పడం రివాజుగా మారింది. నిపుణులు దీన్ని 'నార్సిసిజం ఎపిడెమిక్'గా అభివర్ణిస్తున్నారు. ప్రభావం చూపే వ్యక్తిగా నిలవాలనే తపన, విజయవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందాలనే కోరికతో వర్చువల్ స్ట్రాటజీని అమలు చేస్తున్నారు. సోషల్ మీడియాను సెల్ఫ్‌డబ్బా కొట్టుకోవడానికి వేదికగా మార్చేశారు.

లైక్‌లతో ఆనందం.. సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్, కామెంట్లు పొందడమే ప్రధాన లక్ష్యంగా మారుతున్నది. పోస్టు చేసిన ప్రతిసారీ మరింత స్పందన రావాలని చూసే ఈ సైకిల్‌ను 'డోపమైన్ రష్' అని పేర్కొంటున్నారు నిపుణులు. వాస్తవ పాలన కన్నా, సోషల్ మీడియా ట్రెండ్స్‌లో కనిపించడమే వీళ్లకు ముఖ్యం అన్నమాట. ప్రజల్లో తమ 'డిజిటల్ ఇమేజ్' మెరుగుపడితే, నిజమైన పనితీరు ఎలా ఉన్నా ఫలితాలు సాధించొచ్చనే భావన పెరగడమే ఇందుకు కారణం.

సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. ఇవి చూడటానికి బాగుంటాయి. కానీ, వీటిలోని నిజాయతీ మాత్రం శంకించాల్సిందే! 'సోషల్ మీడియా ఒక సాధనంగా ఉండాలి. అది ప్రజా సేవను మరిచేలా మారకూడదు' అనేది నిపుణుల మాట. విజయాలను పంచుకోవడం మంచిదే. కానీ, డిజిటల్ ప్రచారం నిజమైన పాలనను దాటిపోకూడదు.


# యువ వికాసానికి సర్వర్ బిజీ సమస్య

**దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులు -మూడు రోజులుగా సర్వర్ బిజీబిజీ**

**అర్ధరాత్రి కూడా అదే పరిస్థితి -పథకం దరఖాస్తుకు నేటితో గడువు పూర్తి**

**ఇప్పటికే 16 లక్షలకు పైగా దరఖాస్తులు! -మరో వారం గడువు ఇవ్వాలని డిమాండ్**

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి




రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సర్వర్ బిజీ సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. మూడు రోజులుగా సర్వర్ బిజీ అవడంతో ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల వద్ద ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. అర్ధరాత్రి వేళల్లోనూ సర్వర్ వేగం పుంజుకోవట్లేదు. యువ వికాసం దరఖాస్తుకు గడువు సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకునేవాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒక్కసారిగా దరఖాస్తులు పోటెత్తడంతో నెట్‌వర్క్ సమస్యకు దారితీసింది. మార్చి 17 నుంచి యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకాగా ఆదివారం రాత్రి వరకు ఆన్‌లైన్‌లో 14 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఆఫ్‌లైన్‌లో వచ్చిన మరో 2 లక్షలకుపైగా దరఖాస్తులను నెట్‌వర్క్ ఇబ్బందుల వల్ల ఆన్‌లైన్ చేయలేకపోయారు. వరుస సెలవులు, నెట్‌వర్క్ ఇబ్బందుల దృష్ట్యా మరో వారం రోజులు గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా, యువజన సంఘాల నాయకులు సీఎంకు లేఖలు రాశారు.

శుక్ర, శని, ఆదివారాల్లో సర్వర్ బిజీగా ఉండటంతో చాలా మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఒక్క దరఖాస్తుకు గంటకుపైగా సమయం తీసుకుంటోందని తెలిసింది. రద్దీ ఎక్కువగా ఉండటంతో కొన్ని మీసేవా కేంద్రాలను రాత్రి వేళల్లోనూ తెరిచే ఉంచుతున్నారు. అర్ధరాత్రి కూడా సర్వర్ బిజీ అనే వస్తోంది. ఈ పథకం ప్రారంభంలో ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుకు అవకాశమిచ్చారు. నెట్‌వర్క్ ఇబ్బందులు, సెలవులు వంటి కారణాలతో గడువు ఈ నెల 14వరకు పెంచుతూ.. ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తుకు అనుమతిచ్చారు. దీంతో చాలా మంది మండలం, మునిసిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాల్లో ఆఫ్‌లైన్‌లో సమర్పించారు. నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ఆఫ్‌లైన్‌లో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించిన దరఖాస్తుల్లో ఇంకా సుమారు 2లక్షలకు పైగా ఆన్‌లైన్‌లో నమోదుకాలేదని తెలిసింది. రేషన్‌కార్డు లేనివాళ్లకు ఆదాయం సర్టిఫికెట్, తెలంగాణ ఏర్పడ్డాక తీసుకున్న కులం సర్టిఫికెట్ దరఖాస్తు సమయంలో తప్పనిసరి చేయడంతో వాటిని పొందడంలోనూ జాప్యమే జరుగుతుంది. అక్కడ కూడా నెట్‌వర్క్ సమస్య, సరిపడా సిబ్బంది లేకపోవడం, సెలవుల కారణంగా చాలా మంది ధ్రువపత్రాలు పొందలేకపోయారు. ఈ నేపథ్యం లో దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అయితే గడువు పెంపు విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సోమవారంతో గడువు ముగుస్తుందని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి ఒకరు చెప్పారు.

గడువు పొడిగించండి: ఎన్ఎస్‌యూఐ..రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు మరో పది రోజులు పొడిగించాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖలు రాశారు.

పోటెత్తుతున్న దరఖాస్తులు..రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి మార్చి 16న నోటిఫికేషన్ జారీ చేసి 17 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. తొలుత దరఖాస్తుకు ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించి తర్వాత గడువును ఈ నెల 14వరకు పెంచింది. రూ.50వేల లోపు యూనిట్ ఏర్పాటు చేసుకునేవాళ్లకు నూరు శాతం, మిగిలిన యూనిట్లకు 70 నుంచి 90శాతం రాయితీని ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేయడంతో యువత, రైతులు, వివిధ వర్గాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకోవడానికి పోటీపడుతున్నారు.

# హెచ్ఐవీ రోగుల్లో మహిళలే ఎక్కువ

**తెలుగు రాష్ట్రాల్లో 3.53 లక్షల రోగుల్లో మహిళలు 1.93 లక్షల మంది!**

**హెచ్ఐవీ కేసులు దక్షిణాదిలోనే అధికం 56 శాతం రోగులు ఐదు రాష్ట్రాల్లోనే**

**తెలంగాణలో 1.31 లక్షల మంది రోగులు ఐదో స్థానంలో రాష్ట్రం.. 2వ స్థానంలో ఏపీ**

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

దేశవ్యాప్తంగా 18,36,983 మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. హెచ్ఐవీ బాధితుల్లో ఎక్కువమంది 10,22,809(56%) మంది దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నారు. హెచ్ఐవీ బాధితుల్లో తెలుగు రాష్ట్రాల్లో 3.53 లక్షల మంది ఉన్నారు. కేసుల పరంగా తెలంగాణ ఐదో స్థానంలో.. ఏపీ రెండో స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని హెచ్ఐవీ బాధితులు, చికిత్స పొందుతున్న రోగుల గణాంకాలను కేంద్ర గణాంకాలు, ప్రణాళిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ బాధితుల్లో మహిళలే ఎక్కువగా ఉన్నారు. తెలంగాణలో 1.31 లక్షల మంది బాధితుల్లో.. 60,640 మంది పురుషులు, 69,940 మంది మహిళలు, 780 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.ఏపీలో 2.22 లక్షల మంది బాధితులుంగా.. వీరిలో పురుషుల వాటా 98,432 కాగా.. 1,23,103 మంది మహిళలు, 810 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా హెచ్ఐవీ బాధితు లంతా చికిత్స పొందుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. హెచ్ఐవీ కేసుల్లో మహారాష్ట్రలో టాప్‌లో ఉంది. అక్కడ 3,18,492 మంది బాధితులుండగా.. 2.01 లక్షల కేసులతో కర్ణాటక మూడో స్థానంలో ఉంది. తమిళనాడులో 1.37 లక్షల మంది, యూపీలో 1.23 లక్షల మంది హెచ్ఐవీ బాధితులున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న హెచ్ఐవీ బాధితుల్లో.. పురుషులు 9.06 లక్షల మంది, మహిళలు 8.4 లక్షల మంది ఉన్నారు. టీనేజర్లలో 46,925 మంది బాలురు, 36,452 మంది బాలికలు హెచ్ఐవీకి చికిత్స తీసుకుంటున్నారు. టీనేజర్లలో.. తెలంగాణలో 4,278 బాలబాలికలు, ఏపీలో 7,890 మంది బాలబాలికలు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశం పాల్గొన్న ఏఐసిసి పరిశీలకులు

**నేటి కేసరి జగిత్యాల మే 7**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు స్థానిక ఏ బీ కన్వెన్షన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు.ఏఐసీసీ పరిశీలకులు కత్తి వెంకట స్వామి, అంజన్ కుమార్ పాల్గొన్నారు.మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన కాంగ్రెస్ పార్టీ పట్ల క్రమశిక్షణ కు నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ పార్టీ నష్టపోతామని తెలిసినా విద్యార్థులు, యువకుల బలిదానాలు కు ముగింపు పలకాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారు.ఓ బీ సీ లకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ కల్పించాలని, కుల గణనతో వారికి న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కుల గణన చేపట్టారు అన్నారు. సంక్షేమంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నీ మించిన నాయకుడు ఎవరు లేరని సూచించారు.సిలిండర్, ఉచిత గృహ విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రుణ మాఫీ కల్పిస్తున్నాం అని తెలిపారుదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా బీజేపీ రుణ మాఫీ చేయడం లేదని విమర్శించారు.బీ ఆర్ ఎస్ రుణ మాఫీ చేయలేమని చేతులు ఎత్తేశారు అన్నారు.రైతులకు అండగా నిలవాలని రెండు లక్షలు పంట రుణ మాఫీ కోసం 21 వేల కోట్ల కేటాయించారని తెలిపారు.పంట రుణ మాఫీ గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించాను తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించడం ధైర్యం తో తీసుకున్న నిర్ణయం.పథకాల అమలుకు ఎదురయ్యే ఆర్థిక సమస్యలు వివరించడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు.అభివృద్ధి చేస్తున్న ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నాం ఆవేదన వ్యక్తం చేశారు.సమన్వయ లోపం ఎక్కడ ఉందో గుర్తించి, పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు .రాహుల్ గాంధీ ప్రధాని గా చూడాలంటే రాష్ట్రంలోనీ అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి అన్నారురత్నాకర్ రావు నేను ఇద్దరం అభివృద్ధిలో పోటీ పడ్డం..అని గుర్తు చేసుకున్నారు.జగిత్యాలలో జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసినం అన్నారు రత్నాకర్ రావు పట్టుబట్టి పశు వైద్య కళాశాల ఏర్పాటు చేశారు.జగిత్యాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని నూకపల్లి లో స్థలం సేకరించి 4000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినం తెలిపారు అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ లో చేరి,పదేళ్లు అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడు అభివృద్ధి చేస్తారా అని ప్రశ్నించారు.పార్టీ మంజూరు చేసిన నిధులతో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయని వాళ్లే పనులు చేస్తున్నారు.పదేళ్లు కష్టపడి పోరాటం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు ఆశించడం తప్పా ప్రశ్నించారుమా కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపండి..వారి గౌరవాన్ని కాపాడాలి అన్నారు.ఏ పార్టీ కి కూడా నీతి, నిజాయతీ, నైతిక విలువలు లోపిస్తే ఏ పార్టీ మనుగడ సాగించలేదని సూచించారు.రాహుల్ గాంధీ ఆలోచన విధానం అమలు. చేయాలి..రాహుల్ గాంధీ నైతిక విలువలతో భారత్ జోడో యాత్ర తో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారు.ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణలో మత ప్రాతిపదికన ఓట్లు చిలినాయి అని తెలిపారు.అధికారికంగా పార్టీ ఫిరాయింపు అవకాశం లేదు..మునిగేటుడు ఎట్లా అయినా మునుగుతడు.. కానీ పార్టీని ముంచి పోతాడు.. ఇది కార్యకర్తల ఆవేదన అని చెబుతున్న అన్నారుప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి..పార్టీ పటిష్టత కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది..కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసం కల్పించడం ప్రధానం అని గుర్తించాలి అన్నారుపరిశీలకులు కత్తి వెంకట స్వామి మాట్లాడుతూ.కార్యకర్తల ఆవేదన వినకపోతే పార్టీ అగ మైతది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎదురు దెబ్బలు తిన్నా నిలబడి గెలుస్తుండటానికి కారణం కార్యకర్తలు మాత్రమే తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచన, ఏ ఐ సీ సి నిర్ణయం మేరకు కార్యకర్తలను గుర్తించి..వారిలో ఆత్మవిశ్వాసం నింపి, అండగా నిలిచేందుకు సమావేశం నిర్వహించామని అన్నారు.బీసీ ల కోసం పోరాటం చేసిన నాయకుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు.రాష్ట్ర చరిత్రలో ఒక స్తంభం నిలబెట్టాల్సిన అవసరం ఉంది.. జీవన్ రెడ్డి బాహుబలి.. జీవన్ రెడ్డి విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు.జీవన్ రెడ్డి ఆలోచన విధానం..అంకిత భావం..సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేలా నా వంతుగా ప్రధాన పాత్ర పోషించేందుకు కృషి చేస్తా..జగిత్యాల జిల్లా లో సంస్థాగత పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాను.పదేళ్లు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికే గుర్తింపు ఉంటది అని స్పష్టం చేశారు.సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి జీవన్ రెడ్డి యే ఆధారమని అనడం తో కార్యకర్తలు, నాయకులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రక్షణ కోసం కృషి చేసే వారే కాంగ్రెస్ పార్టీ అని, ఆయారం.. గయరాంలు పార్టీ కాదు అని అన్నారు.గ్రామ స్థాయి నుండి పార్టీని పునర్నిర్మాణం. చేసేందుకు అందరూ కృషి చేయాలి.అంజన్ కుమార్ మాట్లాడుతూ..నిజమైన కార్యకర్తల గుర్తింపు ఇస్తాం.బీసీ లను గుర్తించి, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు తగిన ప్రాధాన్యం ఉంటది..పదేళు ్లగా పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు ఇస్తాం. జీవన్ రెడ్డి పార్టీ కోసం చేస్తున్న కృషి, త్యాగం వెలకట్టలేనిది.. పార్టీ కార్యకర్తల గౌరవాన్ని కాపాడుతాంరాజీవ్ రహదారి నీ ఏర్పాటు చేసిన నాయకుడు జీవన్ రెడ్డి..శాసన సభలో ఏకైక కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పోరాటం చేసి, బీ ఆర్ ఎస్ పార్టీ ఓటమి, కాంగ్రెస్ పార్టీ విజయంలో జీవన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు.గ్రామ స్థాయి నుండి పటిష్టం చేయాలి..అన్ని పార్టీ పదవుల్లో పదేళ్లకు పైగా పార్టీ కోసం కృషి చేసిన వారికి మాత్రమే వస్తాయి.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేమని పార్టీ అధిష్టానం చెప్పినా జీవన్ రెడ్డి లక్ష్మణ్ కుమార్ కు టికెట్ ఇవ్వకుంటే నాకు కూడా టికెట్ ఇవ్వకండి అని అండగా నిలిచారు జీవన్ రెడ్డి అని గుర్తు చేసుకున్నారు.నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న జీవన్ రెడ్డినీ గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ ది అని అన్నారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధిస్థానం దృష్టికి తీసుకెళ్లాలి అని కోరారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..పార్టీ భవిషత్ కోసం పనిచేయాలి..బీ ఆర్ ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారు.పదేళ్ల కష్టపడ్డ వారికి గౌరవం దక్కలేదని కార్యకర్తలు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నాయకులు,జువ్వాడి నర్సింగ్ రావు, కృష్ణ రావు, కరంచంద్, బండ శంకర్, అవేజ్, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, గంగాధర్, కొత్త మోహన్, ధరా రమేష్ బాబు, బీరం రాజేష్, మన్సూర్, బీరం రాజేష్, దినేష్ కుమార్, నిశాంత్ రెడ్డి, సంతోష్ కుమార్, రాజన్న, మహేందర్ రెడ్డి, అజీమ్, ప్రసాద్, షాకీర్,దుర్గయ్య, అశోక్, జలపతి, గోపి రాజిరెడ్డి, మ్యకల రమేష్, గోపి మాధవి, శ్రీనివాస్ నవీన్ వివిధ మండలాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వాలని, పార్టీ ఆదేశాలు తూ చ తప్పకుండా పాటిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని



అన్నారు.నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న జీవన్ రెడ్డి కి తగిన గుర్తింపు ఇవ్వాలని, జీవన్ రెడ్డి పదవికి ఇవ్వాలని, ఈ అంశాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య సమన్వయం చేస్తూ, సమస్యలను పరిష్కరించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.కాంగ్రెస్ పార్టీ నీ బతికించిన వారికి గుర్తింపునివ్వాలి.. బతకడం కోసం పార్టీ లోకి వచ్చిన వారికి కాదు అని స్పష్టం చేశారు.కింది స్థాయి కార్యకర్తలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన వారికి పదవులు ఇవ్వాలని కోరారు.పని చేసే వారికి గుర్తింపు ఇవ్వకుంటే పార్టీ ఉనికి ప్రశ్నార్థకం మారుతుందని అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ హామీల అమలు పై ప్రశ్నించినందుకు కేసులు పెట్టారు.. పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలి..బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించాలి...కాంగ్రెస్ పార్టీ కోసం జైలుకు వెళ్లిన..పోలీసు లాటి దెబ్బలు తిన్నాం..పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తుంది..అని వాపోయారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి చేసిన, చెప్పుకోవడంలో వెనకపడుతోంది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదు.. కార్యకర్తలను పట్టించుకోకపోతే పార్టీ నష్టపోతుంది.స్టానిక సమస్యలు పట్టించుకునే వారు లేరు..స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే, సమస్యలు పరిష్కారం అవుతాయి.. కాంగ్రెస్ పార్టీ కుటుంబాన్ని కాపాడుకోవాలి..కింది స్థాయ కార్యకర్తలు..నాయకులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.జీవన్ రెడ్డి కి సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నీ బతికించారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన జీవన్ రెడ్డి కి తగిన గౌరవం ఇవ్వాలి..నేను కూడా జీవన్ రెడ్డి అభిమాని అన్న రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డి సేవలను గుర్తించాలి.పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించకుంటే మా భవిషత్ ఏమిటి..అని నిలదీశారు.జీవన్ రెడ్డి వెంటనే ఉంటాం..జీవన్ రెడ్డి తోనే మా జీవితం..కాంగ్రెస్ పార్టీ అంటేనే జీవన్ రెడ్డి.. జీవన్ రెడ్డి అంటేనే కాంగ్రెస్ అనేవిదంగా పార్టీని బలోపేతం చేశారు.కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే కు నిధులు ఇస్తుండడం తో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు పనులు కేటాయిస్తున్నారు. రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇళ్లు అన్నింట్లో బీఆర్ఎస్ నాయకులకు కెటాయిస్తున్నరు.దొంగలకు తాళం చెవులు ఇచ్చి, పార్టీ బలోపేతం చేయమంటే ఎలా అవుతుంది అని ప్రశ్నించారు.పని చేసిన నాయకులకు గుర్తింపు ఇవ్వకుంటే పార్టీ బలోపేతం ఎలా చేస్తాం తెలియజేయాలిఆస్తులు కాపాడుకునేందుకు, పార్టీ లోకి వచ్చి నిజమైన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారు.బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకుల పై కేసులు పెట్టారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మాట చెల్లడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నియామకాలు చేపట్టాలి.గతంలో ప్రజా వ్యతిరేక పనులను నిలదీస్తూ, పోరాటం చేసినం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవమానాలకు గురి అవుతున్నాం.. ఇందుకేనా కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చింది అని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ లోని నిజమైన కార్యకర్తలను పార్టీ నుండి వెళ్లగొట్టేందుకు ఎమ్మెల్యే కుట్ర చేస్తున్నారు.. అధిష్టానం క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సమీక్షించాలి..కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి.జీవన్ రెడ్డి సేవలు వినియోగించ ుకోకోతే కాంగ్రెస్ పార్టీ కి నష్టం జరుగుతది.జీవన్ రెడ్డి అన్ని అంశాల పై అవగాహన ఉన్న మేధావి..ఓసీ కి చెందిన వ్యక్తి ఆయినా బీసీ ల కోసం పోరాటం చేస్తున్నరుజీవన్ రెడ్డి సేవలు వినియోగించుకోకుండా ఇండియా టీం లో స్టార్ బ్యాట్మన్ ను పక్కన పెట్టి మ్యాచ్ గెలుస్తున్నా అంటే సాధ్యమా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ లో పదవి రావాలంటే బీ ఆర్ ఎస్ పార్టీ లో పని చేసిన ఉండాలి అని ప్రచారం ఉంది.జీవన్ రెడ్డి పదవికి ఇవ్వకుంటే తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతది.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**-విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- మెట్టుపల్లి ,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి మే 7**

ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సూచించారు మెట్టుపల్లి ,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ%శీ%లో 5 ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశు భ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, సి.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు.. యుద్ధం వస్తే కేటగిరీ-2 హిట్‌లిస్ట్‌లో హైదరాబాద్, వైజాగ్

**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

భారత్– పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారమే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ వేగంగా అడుగులు వేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ను చావు దెబ్బ కొట్టే ప్రయత్నం చేసింది. %ూాఖ%లో ఉగ్రమూకల నివాసాలే టార్గెట్‌గా విరుచుకుపడింది. దాంతో.. పాకిస్తాన్‌లో అలజడి రేగుతోంది. ఇది మరింత పీక్ స్టేజ్‌కు చేరి భారత్– పాక్ మధ్య యుద్ధం వస్తే పరిస్థితులు ఎలా ఉండబోతున్నాయి?.. దేశంలోని ఏఏ ప్రదేశాలను పాకిస్తాన్ టార్గెట్ చేసుకునే అవకాశం ఉంది?.. అందులోనూ తెలుగు రాష్ట్రాలపై ఏ మేరకు ప్రభావం ఉంటుంది?.. అనే అంశాలు ఆసక్తి రేపుతున్నాయి.భారత్– పాక్ వార్ ప్రకంపనల నేపథ్యంలో ఢిల్లీ వేదికగా కేంద్ర హోంశాఖ హైలెవల్ మీటింగ్ జరిగింది.

## దొంతపూర్ పేకాట స్థావరంపై సీసీ ఎస్ పోలీసుల దాడి

**పోలీసుల అదుపులో 6 గురు, 26060/- రూపాయలు స్వాదీనం**



**నేటి కేసరి జగిత్యాల క్రైమ్ మే 7**

జగిత్యాలజిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 6గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.26060 /రూపాయలు, 6 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు.

పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ధర్మపురి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.కానిస్టేబుల్స్ రమేష్, అఫ్రోజ్, కమలాకర్, ఖాసీం పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా బాణా సంచాలు కాలుస్తూ సంబరాలు



**చిన్నశంకరంపేట, మే 7 ,నేటికేసరి**

జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రవాదులు చేసినటువంటి దాడిని అధికారంగా మన భారతదేశ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేసిన ఆపరేషన్ సింధూర కార్యక్రమానికి మద్దతుగా బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో మెదక్ ుచేగుంట రోడ్డుపై బాణా సంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకొని శాంతియుతంగా ఉండాలి అన్నారు లేదంటే భారత పౌరులు అందరు పాకిస్తాన్పై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఉగ్రవాదుల మద్దతు దాదులు కొంతమంది భారతదేశంలో ఉన్నటువంటి వారు ఉన్నపలంగా దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనగం మల్లారెడ్డి, వనం నర్సింలు,నైనా బోయిన దశరథ్, తాళ్ల శంకర్, చిన్న గౌను సిద్ధిరాములు,మహేష్, సాయి కిరణ్, చిన్నంగల కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు..


## చూడటానికి మొక్కజొన్న పంటే అది.. కానీ దగ్గరకెళ్తే పరేషాన్ పక్కా!



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

వేసవిలో పంటలు పండించడం అంత సులువుకాదు. ముఖ్యంగా ఈ వేసవి రోజుల్లో కూరగాయ పంటలను ఎండ వేడి నుంచి కాపాడుకోవటానికి ఓ రైతు వినూత్న ప్రయత్నం చేశాడు. అటు కూరగాయల మొక్కలకు ఎండ నుంచి కాపాడటంతోపాటు.. కావాలన్నినంత నీటిని సమృద్ధిగా అందిస్తున్నాడా రైతు. ఏకకాలంలో రెండు, మూడు పంటలను పండిస్తూ ఎందరో రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.. నాగర్‌కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్‌కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉపాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది. ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్‌ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళ్లు, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర %–% దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్‌లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్షియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

# వృత్తి పరుగులో కఠోర సత్యాలు



ఇప్పుడు ఉద్యోగ పర్వం అంటే కార్పొరేట్ ప్రపంచమే. అన్నీ ప్రైవేట్ ఉద్యోగాలే. కాబట్టి, కార్పొరేట్ పరుగు ఇప్పుడిప్పుడే మొదలుపెట్టిన వాళ్లు, ఇప్పటికే పోరాడుతున్న వాళ్లు పని ప్రదేశాల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి కొన్ని కఠోరమైన సత్యాలు తెలుసుకుని ఉండాలి.

కష్టించి పనిచేయడమే కాదు.. జీవితంలో విజయం సాధించడానికి కష్టపడి పనిచేయడం ప్రధానం. కాకపోతే ఈ సూత్రం అన్నిసార్లూ విజయానికి హామీ ఇవ్వకపోవచ్చు. కెరీర్‌లో అభివృద్ధి చెందడానికి కష్టానికి తోడుగా ఆఫీస్‌లో మంచి నెట్‌వర్క్ ఏర్పర్చుకోవడం, తెలివిగా పనిచేయడం కూడా అవసరమవుతాయి.

ఉద్యోగ భద్రత ఉండదు.. కంపెనీలో మీరెంత కష్టపడి పనిచేసినా, విలువైన వ్యక్తి అయినా ఎప్పుడో ఓసారి ఉద్వాసన తప్పకపోవచ్చు. అందుకే, కష్ట సమయాలను ఎదుర్కోవడానికి అన్నివేళలా బ్యాకప్ ప్రణాళిక సిద్ధంగా ఉంచుకోవాలి.

నైపుణ్యాలే కీలకం.. ఉద్యోగంలో ప్రవేశించడానికి డిగ్రీ ఉపకరిస్తుంది. అయితే, కెరీర్‌లో దూసుకుపోయే విషయంలో మీ నైపుణ్యాలు, తెలివితేటలే అంతిమ నిర్ణేతలు అని గుర్తుంచుకోండి.

ఆఫీస్ రాజకీయాలు తప్పనిసరి.. ఆఫీసుల్లో రాజకీయాలను అన్నిసార్లూ తప్పించుకోవడం సాధ్యం కాదు. కాబట్టి, వాటినుంచి దూరంగా పరిగెత్తే బదులు, సహోద్యోగులతో సామరస్యం కోల్పోకుండా మీకు ఎదురయ్యే ఆటంకాలను తెలివిగా అధిగమించడం నేర్చుకోవాలి.


నెట్‌వర్కింగ్ ప్రధానం.. కార్పొరేట్ ప్రపంచంలో మీకేం తెలుసు అనే దానికంటే మీకు ఎవ్వరు తెలుసు అనే అంశం చాలా ప్రధానమైంది. కాబట్టి, మీ తోటివారితో బలమైన వృత్తిగత సంబంధాలను ఏర్పర్చుకోవాలి.

అన్నివేళలా పనినే ప్రేమించలేరు.. ఉద్యోగం అంటే ఎంత ఉత్సాహంగా ఉన్నప్పటికీ, ఎప్పుడో ఓసారి మీ పని పట్ల ఇష్టం తగ్గిపోవచ్చు. అలాంటి సమయాల్లో మీ వృత్తిలో ముందుకు సాగడానికి క్రమశిక్షణ, స్థిరత్వం ఎంతో దోహదపడతాయి.

ఒకరు కాకపోతే ఒకరు.. కొంతమంది మిమ్మల్ని కంపెనీకి అమూల్యమైన సంపదగా పేర్కొంటూ ఉండొచ్చు. అంతమాత్రాన మిమ్మల్ని వేరెవ్వరూ భర్తీ చేయలేరని అతి విశ్వాసానికి పోకూడదు. అందువల్ల అణకువగా, ఇతరులు మిమ్మల్ని అనుసరించేలా నడుచుకోవాలి. నిజాయతీగా మీ బాధ్యత నిర్వర్తించాలి. మీ విజయాలు మిమ్మల్ని అహంభావిగా మార్చకుండా జాగ్రత్తపడాలి.

జీవితం-పని సమతూకం.. కొన్నిసార్లు వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెడితేనే విజయం సిద్ధిస్తుంది. అందువల్ల పూర్తిగా పనికే అంకితం కావొద్దు. ముందుగా మీ జీవిత ప్రాథమ్యాలేంటో నిర్ణయించుకోవాలి. వృత్తితోపాటు జీవితంలోనూ విజయం సాధించాలి.

వైఫల్యాలు సహజమే.. వృత్తి జీవితంలో ఒడుదొడుకులు, ఎత్తుపల్లాలు అత్యంత సహజం. కాబట్టి, మీరు అనుకున్నట్టు జరగకపోతే కుంగిపోవద్దు. బదులుగా మీ పొరపాట్ల నుంచి నేర్చుకోవాలి. పనిలో మెరుగుపడాలి. కెరీర్‌లో ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. యోగ్యతకు తగిన జీతం.. ఉద్యోగులకు తామెంత వేతనం ఇవ్వగలమనే దాని గురించే సంస్థలు ఆలోచిస్తాయి. కాబట్టి మీకు తగిన మొత్తం గురించి యాజమాన్యంతో చర్చించాలి. మీ సామర్థ్యం గురించి మీరు విశ్వాసం కలిగించాలి.



# శుభ వాస్తు



ఇంటి ప్లాను సొంతంగా మార్చుకొని కట్టుకొనేటట్లు అయితే.. ఆ ప్లాను తీసుకోవడం ఎందుకు? మీరే ఇష్టం వచ్చిన ప్లాను వేసుకొని కట్టుకోవచ్చు కదా! ఎవరు వద్దంటారు. మీ ఇల్లు మీ ఇష్టం కదా! శాస్త్రం ప్రకారం కట్టాలి అనుకుంటే.. దానిని పూర్తిగా అనుసరించాలి. ఏదో తంతుకోసం ప్లాను తీసుకొని, అందులో ఎన్నో మార్పులు చేసి, కట్టేటప్పుడు ఎవరో చెబితే.. మళ్లీ మార్చి. కాదుకాదు.. అని ఈశాన్యం ఖాళీగా ఉండాలని.. డ్రాయింగ్ రూమును కారు పార్కింగ్ చేసి ఇల్లు కడితే.. దానికి ఔన్నత్యం ఉంటుందా? దాన్ని శాస్త్రగృహం అని అంటారా? ఆ గృహం శుభాలు కలిగిస్తుందా? 'ఎంతశాతం వాస్తు ఉండాలి?' అనేది ఏంటి? వందశాతం శాస్త్రానికి ఉంటేనే.. చెడు కర్మ ఫలితాలు అణిగిమణిగి ఉంటాయి. ఇక మీరు ఆ ప్లానులో మార్పు చేస్తే.. అందులో వాస్తు ఎలా ఉంటుంది? మీరేకాదు.. చాలామంది యజమానులు తెలిసీతెలియక మార్పులు చేస్తూ పోతుంటారు. పడమర ఖాళీ వదిలి.. అటు జాగ ఉందికదా అని మాస్టర్ బెడ్‌రూముకు అటాచ్డ్ బాత్‌రూమును పశ్చిమం స్థలంలోకి జరిపి కడుతారు. లిఫ్ట్‌ను తూర్పులో పెట్టి, దాని వెనక భాగం పూజగది చేస్తారు. వాళ్ల దృష్టిలో.. ఇది మంచిదే కదా! అనుకుంటారు. మంచి చెడ్డలు నిర్ణయించాల్సింది మనంకాదు.. శాస్త్రం! దాని పరిపూర్ణ ప్రయోగజనిత ఫలమే గృహం. అప్పుడు ఆ గృహమే సౌభాగ్య నిలయం అవుతుంది. శాతాల మీద ఆధారపడి శాస్త్రం ఉండదు. అంత పెద్ద సీసా నిండా తేనె ఉన్నా, అందులో ఒక్క నీటిచుక్క పడితే చాలు.. తేనె మొత్తం పాడైపోతుంది. లేదంటే ఆ తేనె వేల సంవత్సరాలు అయినా చెడిపోదు. అలా.. శాస్త్ర స్వభావం కూడా అంతే! మన సొంత తెలివిని దేంట్లోనూ వాడకూడదు. అది బెడిసి కొడుతుంది. ఇంటి ప్లాను ప్రకారం ఇంటి నిర్మాణం జరుగుతున్నదా? లేదా అనేది చూస్తూ ఇంటిని కట్టుకోండి. అదే మిమ్మల్ని గట్టుకు చేరుస్తుంది. మా ఇంటి బెడ్‌రూముకు ఫాల్స్ సీలింగ్ చేశాం. దానిలో మీద పిరమిడ్స్ పెట్టాం. ఇది మంచిదేకదా!? ఎక్కడో చూసి, ఏదో విని సొంత ప్రయోగాలు చేయకూడదు. 'పిరమిడ్' శక్తిమంతమైనదే! కానీ, ఆ పిరమిడ్‌లను చిన్నచిన్నవి కొని ఫాల్స్ సీలింగ్‌లో పరిచినంత మాత్రాన ఏం ఉపయోగం ఉండదు. పిరమిడ్ కప్పుతో ఒక గదిని కట్టుకొని అందులో ఉంటేనే దాని ఉపయోగం ఉంటుంది. పిరమిడ్ అనేది పంచభూతాల శక్తికి ప్రతిరూపం. అది ఆకాశం కిందే కట్టాలి. అంటే.. దాన్ని ఇండివిజ్యువల్‌గా కట్టి, ఆ గదిలో మెడిటేషన్ చేయడం లేదా టెర్రస్ మీద నైరుతి గదిని పిరమిడ్ వేసుకొని వాడటం వల్ల ప్రయోజనం ఉంటుంది. కేవలం బొమ్మలవల్ల కాదు. పిరమిడ్ గదిలో ఉండటం వేరు. పిరమిడ్ నమూనాలు ఇంట్లో పెట్టుకోవడం వేరు. అరటిపండు తింటే బలం. దాని బొమ్మను ఇంట్లో పెట్టుకుంటే కాదుకదా! ఏవైనా.. ఏదైనా శాస్త్రంతో భౌతికంగా ముడిపడినప్పుడే అవి ప్రయోజనాన్ని ఇస్తాయి. దేనినైనా తెలుసుకొని వాడాలి. దక్షిణం -పడమర రోడ్లు ఉన్న స్థలం కొనవచ్చా? ఒక్క రోడ్డుకన్నా రెండురోడ్లు ఎప్పుడూ గొప్పవే! అయితే, నైరుతి వైపు రోడ్లు.. అంటే దక్షిణం %-% పడమర రోడ్లు వచ్చినప్పుడు ఆ స్థలం పెద్దదిగా ఉండాలి. అలాగే, తూర్పు %-% ఉత్తరాలలో ఎక్కువ స్థలాన్ని ఖాళీగా వదిలి ఇల్లు కట్టాలి. ఈ రెండు వీధులలో ప్రధానమైన వీధి ఏదో చూసుకొని అందులో దక్షిణం పెద్దరోడ్డు అయితే.. ఆ దక్షిణమే సింహద్వారం పెట్టుకొని ఇల్లు కట్టాలి. మెయిన్ రోడ్డు అయితే.. పడమర ప్రధాన ద్వారం వచ్చే పశ్చిమ గృహం కట్టాలి. ఈ స్థలం నైరుతి బ్లాకు అవుతుంది కాబట్టి, జాగ్రత్తగా అన్ని విధాలుగా తెలుసుకొని ఇల్లు నిర్మించాలి. చిన్న నైరుతి స్థలం కొనకూడదు. ఏమాత్రం దిశ వంకరగా ఉన్నా, పూర్తి విదిక్కులు అయినప్పుడు అది ఎంత గొప్ప స్థలమైనా.. ఈ నైరుతి బ్లాకులో నివాసగృహం నిర్మించవద్దు. అన్ని బ్లాకులు, అన్ని స్థలాలు బాగుంటాయి. కానీ, అన్నిటికీ ఒకే పద్ధతి ఉండదు. దేని విలువలు దానివే! వాటిని కోల్పోకుండా ఇల్లు కట్టాలి. ఇంటిని వాడుకునే విధానం కూడా ముఖ్యమా? మాకు నచ్చిన గదుల్లో మేము ఉండొచ్చా? అవును. వస్తువు కన్నా.. వస్తువును వినియోగించడమే చాలా ముఖ్యం. వినియోగించడం రాని వ్యక్తి చేతిలో ఆ వస్తువుకు ప్రయోజనం సిద్ధించదు. ఇల్లు గొప్పగా శాస్త్రానికి కట్టి, ఉన్నచోటే వండుకుందామని 'నైరుతి గదిలో స్టవ్' పెట్టి వాడుకుంటే.. అది విరుద్ధ ఫలితం ఇస్తుంది. 'నా కొడుకు, కోడలు సంపాదిస్తున్నారు. మేం చేతగాని వాళ్లం!' అని 'నైరుతి పడక గదిని' కొడుక్కు అప్పగించకూడదు. రెండు డోర్లు ఉన్నాయి కదా.. మరొకటి అనవసరం అని తూర్పు ద్వారం లేదా ఉత్తర ద్వారం మూసిపెట్టి, ఇంటిని వాడుకోవద్దు. నైరుతిలో మెట్లకింద ఖాళీ జాగా వేస్టుగా ఉందనీ, అందులో లెట్రిన్ గదిని కడదామని ఆ మూలలో నిర్మాణం చేయకూడదు. ఇలా ఇల్లు కట్టడం, దాని వినియోగం తెలిసి చేయాలి. అప్పుడే మంచి జీవనం ఉంటుంది.




# శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రచారకర్తగా గుకేష్

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

భారత చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ దొమ్మరాజును తమ విద్యాసంస్థల ప్రచారకర్త(బ్రాండ్ అంబాసిడర్)గా నియమించామని శ్రీచైతన్య విద్యాసంస్థ తెలిపింది. చిన్న వయస్సులోనే గుకేష్ సాధించిన అసాధారణ విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని శ్రీచైతన్య విద్యాసంస్థల సీఈవో సుష్మ బొప్పన ఒక ప్రకటనలో తెలిపారు. గుకేష్ ప్రేరణతో తమ విద్యార్థులు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక కావడంపై గుకేష్ దొమ్మరాజు సంతోషం వ్యక్తం చేశారు. చదరంగంలో విజయానికి ముందస్తు ప్రణాళిక, వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ ఎంతో కీలకమని, పోటీ పరీక్షలకూ ఇదే విధానం అవసరమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# జాబ్‌లెస్ క్యాలెండర్!..
# 16 నెలల్లో ఒక్క కొత్త నోటిఫికేషనూ ఇవ్వని కాంగ్రెస్ సర్కార్

**కాంగ్రెస్ పాలనలో 'కల్పన'గానే ఉద్యోగాల కల్పన**
**ఆరువేలిచ్చి.. 60 వేల ఉద్యోగాలిచ్చినట్టు పోజులు**
**మార్చి 30 లోపు ఖాళీల వివరాలివ్వాలని టీజీపీఎస్సీ లేఖ.. పదే పదే కోరినా స్పందించని ప్రభుత్వం!**
**ఇండెంట్ ఇవ్వకుండా నోటిఫికేషన్లకు మోకాలడ్డు!**
**ఒక్క కొలువూ భర్తీచేయని జాబ్ క్యాలెండర్‌గా రికార్డు**
**మరోవైపు రిటైర్మెంట్లతో 9 వేల ప్రభుత్వ పోస్టులు ఖాళీ**



అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో మొత్తం 20 రకాల నియామకాలకు సంబంధించిన షెడ్యూల్‌తో కూడిన జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ, ఈ ఏడాది కాలంలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరం వచ్చింది. కానీ, కొత్తగా ప్రకటించాల్సిన జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. ఇస్తే సంవత్సరం మొదట్లో జనవరిలో ఇవ్వాలి. లేదా ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1న ఇవ్వాలి. జనవరి ఒకటి పోయింది. ఏప్రిల్ ఒకటి కూడా గడిచిపోయింది. కానీ, కొత్త జాబ్ క్యాలెండర్ పత్తాలేకుండా పోయింది. ఉద్యోగాలు భర్తీచేసే టీజీపీఎస్సీ కూడా 'ఇండెంట్లు ఇవ్వండి మహాప్రభో..' అని అడిగినా ప్రభు త్వం నుంచి స్పందన లేదు. దీంతో ప్రస్తుతం భర్తీ చేయాల్సిన పోస్టులేవీ టీజీపీఎస్సీ చేతిలో లేవు. అసెంబ్లీలో ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ఇండెంట్లు టీజీపీఎస్సీకి అందలేదు.

ఈ నేపథ్యంలో కొత్తగా 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు భర్తీ చేయాల్సిన ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్‌ను రూపొందించాలని కమిషన్ నిర్ణయించింది. శాఖల వారీగా భర్తీ చేయాల్సిన ఖాళీల వివరాలను 2025 మార్చి 31లోగా సమర్పించాలని ఈ ఏడాది జనవరిలోనే ప్రభుత్వానికి టీజీపీఎస్సీ లేఖ రాసింది. 'ఏడాది కాలంలో భర్తీ చేసే మొత్తం పోస్టుల వివరాలను అందజేయండి. ఏప్రిల్‌లో కసరత్తు పూర్తిచేస్తాం. మే నెల నుంచి వరుసగా నోటిఫికేషన్లు ఇస్తాం. మళ్లీ మార్చి నాటికి ఆయా ఉద్యోగాలన్నింటినీ భర్తీచేస్తాం. మళ్లీ ఏప్రిల్‌లో మరికొన్ని ఖాళీల వివరాలివ్వండి. మళ్లీ మార్చి వచ్చే వరకు ఆయా ఉద్యోగాలను భర్తీచేస్తాం. ఇలాగే క్యా లెండర్‌ను కొనసాగిస్తాం' అంటూ ఆ లేఖలో పేర్కొన్నది. కానీ, సర్కారు నుంచి కనీస స్పందనలేదు.

ఒక్క ఇండెంట్ ఇస్తే ఒట్టు.. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చాలా పెద్ద కసరత్తు. తొలుత ఉద్యోగ ఖాళీల వివరాలను శాఖల వారీగా తేల్చాలి. అవసరమైన మేరకు కొత్త పోస్టులను మంజూరుచేయాలి. వాటికి ఆర్థిక శాఖ ఆమోదం తెలపాలి. ఆయా ఇండెంట్లు టీజీపీఎస్సీకి, ఇతర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలకు చేరాలి. ఆ తర్వాతే రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు నోటిఫికేషన్లు ఇచ్చే ప్రక్రియను ప్రా రంభిస్తాయి. ఇందులో ఎక్కడ ఆలస్యం జరిగినా రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడదు. అయితే, ఇటీవలి కాలంలో ఏ ఒక్క ప్రభుత్వ శాఖలోనూ పో స్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిన దాఖలాలే లేవు. ఉద్యోగాలు కేసీఆర్‌వి.. క్రెడిట్ కాంగ్రెస్.. 16 నెలల్లో 57 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీచేసినట్టు ప్రభుత్వం చెప్తున్నది. వీటిలో కాంగ్రెస్ సర్కారు కొత్తగా భర్తీచేసింది ఆరువేల ఉద్యోగాలే! గ్రూప్-1, డీఎస్సీలు కూడా కేసీఆర్ హయాంలో విడుదలైనవే. పాత వాటిని రద్దుచేసి, కొన్ని పోస్టులను కలిపి విడుదల చేసినవే. కాంగ్రెస్ భర్తీ చేసినట్టు చెప్పుకుంటున్న ఉద్యోగాలన్నీ గతంలో కేసీఆర్ హయాంలో 2022, 2023లో నోటిఫికేషన్లు ఇచ్చినవే. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఉద్యోగాలిచ్చినట్టు ప్రభుత్వం బిల్డప్ ఇస్తున్నది. జేఎల్ నోటిఫికేషన్ దాదాపు 13 ఏండ్ల తర్వాత కేసీఆర్ సర్కారే విడుదల చేసింది. ఇటీవల ఫలితాలు ప్రకటించిన గ్రూప్-4 సహా పలు పరీక్షలను బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే నిర్వహించారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లను కూడా బీఆర్ఎస్ సర్కారే విడుదల చేసింది. వాటిలో కొన్ని కోర్టు కేసుల కారణంగా నిలిచిపోగా, ఇటీవల న్యాయస్థానాల్లో చిక్కుముడులు వీడటంతో ఇప్పుడు నియామకపత్రాలిచ్చి తామే ఇచ్చినట్టు కాంగ్రెస్ సర్కారు చెప్పుకుంటున్నది.

ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని క్యాలెండర్ ఇదే.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇప్పటివరకు విడుదలకాలేదు. ఈ విధంగా ఒక్క నోటికేషన్ కూడా ఇవ్వని జాబ్ క్యాలెండర్‌గా రికార్డులకెక్కింది. అక్టోబర్‌లో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్ ఇస్తామన్నారు. కానీ, ఇవ్వలేదు. విద్యుత్తు సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీచేయాల్సి ఉండగా, అదీ జాడలేదు. జాబ్ క్యాలెండర్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో కేవలం ప్రకటన మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారు. యూత్‌కు ధోకా.. అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించింది. దీనిని మ్యానిఫెస్టోలో సైతం పొందుపరిచింది. అయితే, ఒక్క హామీని కూడా ఈ 16 నెలల్లో నెరవేర్చలేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి, అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు తదితర హామీలేవీ అమలు కాలేదు. తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అటకెక్కింది. ఆఖరుకు ఏడాదిలో ఒక్కసారి మాత్రమే ఫీజు వసూలు చేస్తామన్న హామీని కూడా నిలబెట్టుకోలేదు. టెట్, డీఎస్సీ వంటి పరీక్షలకు రూ.వెయ్యి, రూ.రెండువేల ఫీజులు వసూలు చేసింది. ఉద్యోగాలు 'కల్పనే'నా?.. రాష్ట్రంలో అమలవుతున్న పరిపాలనా సంస్కరణలకు అనుగుణంగా కొత్త పోస్టులను మంజూరు చేయడంలేదు. దీంతో కొత్త ఉద్యోగాల కల్పన అనేది 'కల్పన'గానే మిగిలిపోతున్నది. పలు కీలక శాఖలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నది. ముఖ్యంగా కొత్త జిల్లాల్లో హెచ్‌వోడీ పోస్టులు, క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరుచేయలేదు. అర్థగణాంక శాఖ డైరెక్టరేట్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖల పునర్వ్యవస్థీకరణ ఇప్పటికీ జరగలేదు. మహిళా శిశు సంక్షేమ శాఖదీ ఇదే పరిస్థితి. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలకు మున్సిపల్ ఇంజినీర్ పోస్టులను మంజూరు చేయలేదు. నీటి పారుదల శా ఖలో కొత్త డివిజన్లలో 36 డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను మంజూరుచేయాల్సి ఉన్నది. కొన్ని శాఖల్లో క్యాడర్ స్ట్రెంత్‌ను విభజించలేదు. విద్యాశాఖలో అన్నీ జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయలేదు. ఇంటర్ విద్యాధికారుల పోస్టుల్లేవు. నోడల్ అధికారులతోనే నెట్టుకొస్తున్నారు. ఇటీవల కొత్తగా ఏర్పాటుచేసిన కొన్ని కాలేజీలకు పోస్టులను మంజూరుచేయలేదు.

ఖాళీలున్నా నియామకాలు గుండుసున్నా.. సంవత్సర కాలంలో తొమ్మిది వేల మంది ఉద్యోగ విరమణ పొందారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో తొమ్మిది వేల మంది రిటైర్‌కానున్నారు. ఇవన్నీ ఖాళీలే. పైస్థాయి పోస్టులు ఖాళీ అయితే, కింది వారికి ప్రమోషన్లు ఇ వ్వాలి. దీంతో కిందిస్థాయి పోస్టులు ఖాళీ అవుతాయి. వాటిని భర్తీ చేసుకోవచ్చు. ఒకవైపు, పోస్టులు ఖాళీ అవుతున్నా రిక్రూట్‌మెంట్లు లే వు. రిటైరైన వారినే మళ్లీ కన్సల్టెంట్, కాంట్రాక్ట్ పేరిట కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. 'పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఈ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తూనే ఉన్నాయి. అది ఏ స్థాయికి వెళ్లిందంటే.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం ధర్నాలు చేసిన పరిస్థితి నుంచి.. నోటిఫికేషన్లు చాలిక ఆపండంటూ నిరుద్యోగ యువతీ, యువకులు ఆందోళనలు చేసే పరిస్థితికి వచ్చింది. నోటిఫికేషన్లు పెద్దఎత్తున వస్తున్నాయి. ఒకదానికి, మరోదానికి గ్యాప్ ఇవ్వండి అని డిమాండ్ చేసే పరిస్థితి నెలకొన్నది. మార్చి 31లోగా శాఖల వారీగా ఉద్యోగ ఖాళీల వివరాలివ్వండి. రాబోయే ఏడాదిలో ఏ శాఖలో ఎన్ని పోస్టులను భర్తీ చేయవచ్చో ఆ వివరాలు సమర్పించండి. నోటిఫికేషన్లు ఇచ్చేందుకు మేం ఏర్పాట్లు చేసుకుంటాం. మే నుంచి వరుసగా నోటిఫికేషన్లు ఇస్తాం. ఇది ప్రభుత్వానికి టీజీపీఎస్సీ రాసిన లేఖ రాజీవ్ యువ వికాసం ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన మాట ఇది. ఒకవైపు.. నోటిఫికేషన్లు ఎక్కువై నిరుద్యోగులే వద్దంటున్నారని మాటలుమరోవైపు.. ఖాళీల వివరాలు ఇవ్వకుండా నోటిఫికేషన్లకు పరోక్షంగా మోకాలడ్డుఇదీ కాంగ్రెస్ సర్కారు రీతి! ద్వంద్వనీతి!

# రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్.. రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



‘స్మార్టర్ లివింగ్’ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమి పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 6ఎన్ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీం128జీబీ ధర రూ.12,999, 6జీబీం128జీబీ ధర రూ.13,999, 8జీబీం128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10..శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000%ఖ% టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ ధర, ఫీచర్లు..రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.గార్మెంట్ స్టీమర్.. 1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

## వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే ‘వాబీటా ఇన్ఫో’ తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.మరో కొత్త ఆప్షన్..వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.




# బిజినెస్

## వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లు రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 - 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే ‘ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం’ అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

## ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో ‘ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!’ అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి ‘సీసీఎన్3’ అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపోరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.

